RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, జూన్ 6, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 47 | పేజీలు: 8 | వెల : రూ.1



**అందరూ నీటిని ఆదా చేయాలి.. ప్లాస్టిక్‌ను నియంత్రించాలి: మంత్రి పొన్నం**




## మొబైల్ రీఛార్జ్‌పై మళ్లీ భారం?

### త్వరలో టారిఫ్ల పెంపుకు సంకేతాలు

హైదరాబాద్ : దేశంలోని కోట్లాది మొబైల్ వినియోగదారులకు మరోసారి షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పెరిగిన రీఛార్జ్ ధరలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు, మరోసారి టెలికాం టారిఫ్లు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే 3 నుంచి 6 నెలల్లో మొబైల్ రీఛార్జ్ టారిఫ్లు సుమారు 10 శాతం మేర పెరిగే అవకాశం ఉందని యాక్సిస్ క్యాపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు. సీఎన్బీసీ–టీవీ18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, గతంలో జరిగినట్లుగా 15 నుంచి 20 శాతం భారీ పెంపులు ఈసారి అవసరం లేదని, కానీ టెలికాం సంస్థల ఆదాయాన్ని పెంచేందుకు పరిమిత స్థాయిలో ధరల సవరణ జరిగే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుతం దేశంలో ప్రధాన టెలికాం కంపెనీలు అయిన Reliance Jio, Bharti Airtel, Vodafone Idea తమ సేవల నాణ్యత, 5+ విస్తరణ,

(మిగతా 2వ పేజీలో)

# పాలమూరుకు నీళ్లు ముందే..

# ఆ తర్వాతే ఏపీతో చర్చలు

**పాలమూరు, డిండి ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపుపై ఏపీ స్పష్టత ఇవ్వాలి**

- 90 టీఎంసీలు, 20 టీఎంసీల హక్కులను అంగీకరిస్తేనే తదుపరి చర్చలు
- తెలంగాణ హక్కులపై రాజీ లేదు.. గోదావరిలో ఒక్క చుక్కనీ వదులుకోం
- పోలవరం--బనకచర్ల అంశం కూడా అదే షరతుపైనే: సీఎం రేవంత్‌రెడ్డి
- కృష్ణా, గోదావరి జలాలపై వ్యూహాత్మక పోరాటం కొనసాగుతోంది
- పాలమూరు ప్రాజెక్టు పనులు 2027 జూన్‌లోగా పూర్తి చేస్తాం
- కర్ణాటక సరిహద్దులో కొత్త బరాజ్‌లతో అదనపు నిల్వల లక్ష్యం



నాగర్‌కర్నూల్: కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు–రంగారెడ్డి, డిండి ప్రాజెక్టుల భవిష్యత్తుపై తెలంగాణ ప్రభుత్వం తన వైఖరిని మరింత స్పష్టంగా వెల్లడించింది. తెలంగాణకు రావలసిన నికర జలాల హక్కులను పూర్తిగా అంగీకరించిన తర్వాతే ఆంధ్రప్రదేశ్‌తో ఇతర ప్రాజెక్టుల అంశాలపై చర్చలు జరుపుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు 90 టీఎంసీలు, డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నికర జలాలను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇవ్వాలని, ఆ తర్వాతే పోలవరం--బనకచర్ల లేదా ఇతర ప్రాజెక్టులపై చర్చలు ముందుకు సాగుతాయని తేల్చిచెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించిన అనంతరం కరివేన రిజర్వాయర్ వద్ద మీడియాతో మాట్లాడిన సీఎం, తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఎలాంటి రాజీకి అవకాశం లేదని స్పష్టం చేశారు. కృష్ణా జలాల పంపిణీ వ్యవహారం ఇప్పటికీ బచావత్ ట్రిబ్యునల్ పరిధిలోనే ఉందని, గత ప్రభుత్వ నిర్ణయాల

(మిగతా 2వ పేజీలో)



## అభివృద్ధి అంటే రోడ్లు బిల్డింగ్‌లు మాత్రమే కాదు, ప్రజలకు ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి: మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వితీయ ఎంటర్‌ప్రైజెస్ దుస్తుల తయారీ పరిశ్రమను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేవలం నాలుగు రోడ్లు,బిల్డింగ్‌లు, కాలేజీలు, గుళ్లు కట్టడం లేదా కొమటిచెరువు గట్టును అభివృద్ధి చేయడం మాత్రమే నిజమైన అభివృద్ధి కాదని, ప్రజలకు ఉపాధి కల్పించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయడమే అసలైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా సిద్దిపేట మహిళలకు, గృహిణులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే తన కల టెక్ లైన్ మరియు అద్వితీయ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిజమవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల యూనిఫామ్స్ ఆర్డర్లతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ, ఒక మహిళగా అద్భుతంగా రాణిస్తున్న టెక్ లైన్ అధినేత్రి భువనేశ్వరి కృషిని హరీశ్ రావు అభినందించారు. ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుని, లాభాల కంటే పదిమందికి ఉపాధి చూపించాలనే ఉద్దేశంతో ప్రశాంత్ నగర్‌లో ఈ పరిశ్రమను నెలకొల్పిన కో–ఆపరేటివ్ చైర్మన్ తోట శ్రీకాంత్ రెడ్డి, బృందాన్ని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రస్తుతం ఇక్కడ 70 మంది మహిళలు పని చేస్తున్నారని, త్వరలోనే 100 మంది స్టిచ్చింగ్, మరో 100 మంది ప్యాకింగ్ విభాగాల్లో మొత్తంగా 200 మంది మహిళలకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుందని ఆయన తెలిపారు.

## హైటెక్స్‌లో 'థ్రెడ్ పోచంపల్లి' చేనేత ప్రదర్శన

**ఘనంగా ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల**




హైదరాబాద్ / యాదాద్రి భువనగిరి:జూన్ 5: యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నేతృత్వంలో హైదరాబాద్ హైటెక్స్ (HITEX) హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి Thread. Pochampally (థ్రెడ్ పోచంపల్లి) చేనేత ప్రదర్శన మరియు విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు–భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్ పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన, గజం అంజయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు.



## శ్రీసిటీలో రైలు విడిభాగాల అసెంబ్లింగ్ ప్లాంట్ ఏర్పాటుచేయండి

**లోకోమోటివ్, బోగీ తయారీ కేంద్రం ఏర్పాటుకు సహకరించండి**

**ట్రాన్స్ మాస్ హోల్డింగ్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమావేశం**

సెయింట్ పీటర్స్ బర్గ్ (రష్యా): రష్యాలోని అతిపెద్ద రోలింగ్ స్టాక్ తయారీదారు ఒ అగ్రశ్రేణి ప్రపంచ సరఫరాదారు అయిన ట్రాన్స్ మాస్ హోల్డింగ్ జెఎస్‌సీ (Transmasholding JSC) హెడ్ ఆఫ్ గ్లోబల్ ఫైనాన్స్ Vakhromov Ilya, నిర్వాహకులతో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సెయింట్ పీటర్స్ బర్గ్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... శ్రీసిటీ (తిరుపతి జిల్లా)లోని ఆల్స్టోమ్ భారీ మెట్రో రోలింగ్ స్టాక్ సదుపాయానికి ఆనుకొని ఒక ప్రధాన రైలు విడిభాగాల అసెంబ్లీ ప్లాంట్‌ను స్థాపించాలని ఆహ్వానించారు. దక్షిణాసియా అంతటా భారీ పారిశ్రామిక రైలు ప్రాజెక్టులకు సరఫరా చేయడానికి, ప్రత్యక్ష రహదారి అనుసంధానాన్ని ఉపయోగించుకుంటూ, అధిక సామర్థ్యం గల సరుకు రవాణా లోకోమోటివ్ ఒ బోగీ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే మెట్రో నెట్‌వర్క్‌ల కోసం కీలకమైన సాంకేతిక ఏకీకరణను అందించే స్మార్ట్ సిగ్నలింగ్, ట్రాఫిక్ నియంత్రణ ఆర్‌డీడీ కేంద్రాలు స్థాపనకు భాగస్వాములు అవ్వాలని కోరారు. పోర్టుల్లో ప్రాథమిక రోలింగ్ స్టాక్ ఓవర్‌హాల్ ఒ సముద్ర ఎగుమతి యార్డ్‌ను అభివృద్ధి చేయడం, భారీ రైలు వాహనాలను ప్రపంచ మార్కెట్లకు సజావుగా రవాణా చేయడానికి ప్రత్యేకమైన రైల్–సైడింగ్ బెర్తలను అందించేందుకు ఏపీని ఎగుమతి కేంద్రంగా చేసుకోవాలని సూచించారు. ప్రముఖ మెకానికల్ ఒ రైల్ ఇంజనీరింగ్ సంస్థలతో అనుసంధానించడం ద్వారా, అత్యంత నైపుణ్యం కలిగిన తయారీరంగ ప్రతిభావంతులను నిరంతర సరఫరా చేయవచ్చని, దీని కోసం ఆంధ్రప్రదేశ్ లో టెక్నికల్ స్కిల్ అప్ గ్రేడేషన్ ఒ ఇంజనీరింగ్ నెట్ వర్క్ ను ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ట్రాన్స్ మాస్ హోల్డింగ్స్ జెఎస్ సీ ప్రతినిధులు మాట్లాడుతూ... భారత్ లో 120 వందే భారత్ స్లీపర్ రైళ్లను సరఫరా చేసేందుకు కుదిరిన భారీ వి6.5 బిలియన్ల కాంట్రాక్టును అమలు చేయడానికి, ఎవీఎ భారతీయ జాయింట్ వెంచర్ కైనెట్ రైల్వే సొల్యూషన్స్ పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టీఎంహెచ్ ప్రతినిధులు తెలిపారు.



## అన్నామలై సొంత పార్టీ

చెన్నై, జూన్ 5 : వాయిస్‌టుడే : తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు, ఫైర్‌బ్రాండ్ నేత కె. అన్నామలై శుక్రవారం ఒక సంచలన ప్రకటన చేశారు. తాను బీజేపీకి రాజీనామా చేసినట్లుగా అధికారికంగా ప్రకటిస్తూ, సరికొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించబోతున్నట్లు

(మిగతా 2వ పేజీలో)

## సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలి

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ**



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసారు. సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రకటించిన నిల్వలనుంచి సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు ఎలా మాయమైంది ? తాజాగా 1600 కోట్ల బొగ్గును రేవంత్ రెడ్డి మాయం చేశారు. స్టాక్ యార్డుల్లో ఉండాల్సిన బొగ్గును అప్పనంగా అమ్ముకున్నారు. 1600 కోట్ల విలువ చేసే బొగ్గు ఏమైందో వెంటనే తేల్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి వరుస కుంభకోణాలకు కేరాఫ్ గా మారింది. నైని కుంభకోణం నుంచి మొదలుకొని... వందల అక్రమాల విషయంలో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్

శనివారం, జూన్ 6, 2026

# పాలమూరుకు నీళ్లు ముందే.. ఆ తర్వాతే ఏపీతో చర్చలు

కారణంగా తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ అవసరాలకు తగిన నీటి వాటాను సాధించుకోవడం ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాలమూరు--రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు తగినంత నీటి భద్రత లేకుండా ఇతర అంశాలపై చర్చించడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని, కేంద్ర జలశక్తి శాఖ స్థాయిలో కూడా తెలంగాణ వాదనలను బలంగా వినిపిస్తున్నామని చెప్పారు.గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నికర జల హక్కుల విషయంలో ఒక్క చుక్కనీ వదులుకోబోమని సీఎం స్పష్టం చేశారు. ముందుగా రాష్ట్రానికి కేటాయించిన నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, ఆ తర్వాతే సముద్రంలోకి వెళ్లే వరద జలాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. గోదావరిలో తమ వాటా పూర్తిగా వినియోగించుకోవడం తెలంగాణ హక్కు మాత్రమే కాక బాధ్యత కూడా అని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన జలాలను వారు ఎక్కడ వినియోగించుకోవాలనేది వారి నిర్ణయమని, కానీ తెలంగాణ వాటాపై ఎలాంటి సందేహానికీ తావు లేదన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై కూడా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని విమర్శించారు. ముఖ్యంగా లిఫ్టులు, పంపులు, ఇతర యంత్రాంగంపై అధిక వ్యయం జరిగిందని, కానీ రైతులకు నీరు అందేలా పూర్తి స్థాయి వ్యవస్థ అభివృద్ధి కాలేదన్నారు. తమ ప్రభుత్వం కాంట్రాక్టులు లేదా కమిషన్ల కోసం కాకుండా ఫలితాల కోసం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై వివరిస్తూ, రిజర్వాయర్లు, ట్రంక్ కాల్వల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తున్నామని తెలిపారు. భూసేకరణ తక్కువగా అవసరమయ్యే, ఎక్కువ నిల్వ సామర్థ్యాన్ని కల్పించే పనులను ముందుగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. 2027 జూన్ నాటికి పంపులు, లిఫ్టులు, ప్రధాన కాల్వలు, రిజర్వాయర్ల నిర్మాణాన్ని పూర్తి చేసి ఉదండాపూర్ వరకు నీటిని తరలించే లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. ఆ తర్వాత పంపిణీ వ్యవస్థ, డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణంపై తదుపరి కార్యాచరణ చేపడతామని చెప్పారు. కృష్ణా, భీమా నదులపై తెలంగాణ--కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో కొత్త బ్రిడ్జి కమ్ బరాజ్‌ల నిర్మాణంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించినట్లు సీఎం వెల్లడించారు. కర్ణాటక ఇప్పటికే ఇలాంటి నిర్మాణాల ద్వారా గణనీయమైన నీటి నిల్వలను సాధించిందని, అదే తరహాలో తెలంగాణ కూడా ముందడుగు వేయబోతోందన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నీటి



నిల్వలతో పాటు భూగర్భ జలాల స్థాయి కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కర్ణాటక ప్రభుత్వంతో సమన్వయం ద్వారా సంయుక్తంగా ఈ ప్రణాళికలను అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కేంద్ర రాజకీయాలపైనా స్పందించిన సీఎం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, రైతు ప్రయోజనాలు, ధాన్యం కొనుగోళ్లు వంటి అంశాల్లో కేంద్రం మరింత సహకరించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని వేదికలపై తమ ప్రభుత్వం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతుల సమస్యలను వచ్చే ఆరు నెలల్లో పరిష్కరించనున్నట్లు ప్రకటించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను సాధించేందుకు ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు స్థాయిలో బలమైన న్యాయపోరాటం కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల ఫలితంగా రాబోయే సంవత్సరాల్లో లక్షల ఎకరాలకు కొత్త సాగునీటి వసతి అందుబాటులోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# అన్నామలై సొంత పార్టీ



వెల్లడించారు.అన్నామలై శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టారు. గత 18 నెలలుగా తనకు, ఢిల్లీ , స్థానిక బీజేపీ అగ్రనాయకత్వానికి మధ్య తీవ్రమైన విభేదాలు నడుస్తున్నాయని ఆయన అంగీకరించారు. నిజానికి నేను గత ఏడాది డిసెంబర్ 4వ తేదీనే పార్టీకి రాజీనామా చేయాలని భావించాను. కానీ, ఎన్నికలు ముగిసే వరకు ఓపిక పట్టాలని, ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధిష్టానం నన్ను కోరింది. వారి మాట గౌరవించి ఇప్పటివరకు ఆగాను అని అన్నామలై స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 2020 నాటి ఒక ఆసక్తికరమైన రాజకీయ రహస్యాన్ని అన్నామలై బయటపెట్టారు. సూపర్ స్టార్ రజనీకాంత్ 2020లో రాజకీయ పార్టీ పెట్టాలని భావించినప్పుడు, తనను ఆ పార్టీలో చేరాల్సిందిగా స్వయంగా ఆహ్వానించారని ఆయన గుర్తుచేసుకున్నారు. రజనీకాంత్ నన్ను రమ్మని పిలిచారు. కానీ, అప్పట్లో దేశం కోసం పని చేయాలనే పట్టుదలతో నేను ఆ ఆఫర్‌ను కాదని బీజేపీలో చేరాను అని అన్నామలై పేర్కొన్నారు. నాడు రజినీకాంత్ పిలుపును పక్కనపెట్టి తప్పు చేశాననే భావన పరోక్షంగా ఆయన మాటల్లో వ్యక్తమైంది.

### సరికొత్త ప్రాంతీయ పార్టీ స్థాపన - భవిష్యత్తు ప్రణాళికలు

బీజేపీకి గుడ్‌బై చెప్పిన అన్నామలై.. తాను తమిళనాడు వేదికగా కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ పార్టీ కేవలం నామమాత్రంగా ఉండదని, రాబోయే అన్ని సాధారణ ఎన్నికల్లోనూ తమ పార్టీ ఒంటరిగా బరిలోకి దిగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులో ద్రవిడ పార్టీలకు ప్రత్యామ్నాయంగా, అవినీతి రహిత పాలనే ధ్యేయంగా ఈ పార్టీ నడుస్తుందని ఆయన హింట్ ఇచ్చారు.నా కొత్త పార్టీ కోసం నేను క్షేత్రస్థాయి నుంచి పనిచేస్తాను. రాబోయే ఎన్నికల కోసం సమర్థులైన నాయకులను, నిబద్ధత గల వాలంటీర్లను నేనే స్వయంగా తయారుచేస్తాను అని అన్నామలై ఉద్ఘాటించారు. యువతకు, చదువుకున్న వారికి తన పార్టీలో పెద్దపీట వేస్తానని చెప్పారు. మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలైకు తమిళ యువతలో ఉన్న క్రేజ్ దృష్ట్యా, ఆయన కొత్త పార్టీ వైపు పెద్ద ఎత్తున వాలంటీర్లు తరలివచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికే నటుడు విజయ్ టీవీకే పార్టీ పెట్టి సంచలనం సృష్టించారు. ఇప్పుడు అన్నామలై కూడా కొత్త పార్టీతో రంగంలోకి దిగడం తమిళనాడు రాజకీయాలను మరింత వేడెక్కించింది. అన్నామలై నిష్క్రమణతో తమిళనాడులో ఉనికి చాటుకుందామనుకున్న బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.

# పుప్పాలగూడలో హైడ్రా భారీ ఆపరేషన్

**200 ఎకరాల**
**ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్**

**రూ. 30 వేల కోట్ల**
**విలువైన భూమిని కాపాడిన హైడ్రా**

**హైకోర్టు తీర్పు**
**మేరకు హైడ్రా రక్షణ చర్యలు**

**250 కోట్ల సంవత్సరాల**
**చరిత్రను కాపాడిన హైడ్రా**

**ప్రపంచ పర్యావరణ**
**దినోత్సవానికి హైడ్రా నీరాజనం**



హైదరాబాద్, జూన్ 05: ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్ర రాళ్ల గుట్టలతో పాటు.. ఆతి పురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్టూ.., చేమను హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాల గూడ – ఖాజాగూడ సరిహద్దుల్లో శుక్రవారం 198 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఇందులో 250 కోట్ల సంవత్సరాల చారిత్రక రాళ్ల గుట్టలు కూడా ఉన్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎం డీ ఏకు కేటాయించిన 200ల ఎకరాలు కూడా ఉన్నాయి. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతున్నారు. హైకోర్టును కూడా వీరు ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు.. ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు ఆస్కారం ఇచ్చినట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో గతంలోనే పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రూ. 30వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా.

### రెవెన్యూ రికారక్డుల మేరకు..

సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మొత్తం 293.05 ఎకరాలు కాగా.. ఇందులో 263.05 ఎకరాలను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎండీఏకు కేటాయించింది. రెండు గ్రామాల మధ్య ఓవర్ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో హెచ్ ఎం డీఏకు 200ల ఎకరాలు మాత్రమే మిగిలాయి. ఇవే చారిత్రక గుట్టల ప్రాంతంలో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా.. దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. ఇలా ఎవరికి కేటాయించిన భూములు పోగా.. 200 ఎకరాల హెచ్ ఎం డీ ఏ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు కోరిన విధంగా అక్కడ చారిత్రక బండ రాళ్లను కూడా హైడ్రా కాపాడినట్టయ్యింది. మంచి వ్యూ పాయింట్‌తో ..ఎంతో ఎత్తుగా.. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, 250 కోట్ల సంవత్సరాల చరిత్ర గల కొండలను కాపాడి ప్రకృతిని పరిరక్షించారంటూ రాక్ సొసైటీ ప్రతినిధులు హైడ్రాను కొనియాడారు. రాళ్ల గుట్టలతో పాటు పలు ఆలయాలున్న చారిత్రక స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు. దశాబ్దాల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవను అభినందించారు. ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒక పక్క ఎత్తైన కొండ.. దిగువ భాగంలో ఉన్న భగీరథమ్మ చెరువు సిద్ధమైతే.. ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతుందని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.




## ఎలక్ట్రిక్ బస్సుల్లో ఉద్యోగ అవకాశాలు

హైదరాబాద్, జూన్ 5, ( వాయిస్‌టుడే) : హైదరాబాద్ మహానగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ విస్తరిస్తుండటంతో, ఉపాధి కోసం నగరానికి వచ్చే యువతకు సరికొత్త అవకాశాలు లభిస్తున్నాయి. ప్రస్తుతం మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, హయాత్‌నగర్, రాణిగంజ్ డిపోల పరిధిలో నడుస్తున్న 440 ఎలక్ట్రిక్ బస్సుల కోసం నిబంధనల ప్రకారం సుమారు 1100 మంది డ్రైవర్లను నియమించారు. వీరిలో అత్యధికులు సంగారెడ్డి, వికారాబాద్, సిద్దిపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి పొరుగు జిల్లాల నుండి వచ్చిన వారే కావడం విశేషం. ఉపాధి లభించడంతో వీరంతా కూకట్‌పల్లి, బాలానగర్, ఉప్పల్, ఎల్బీనగర్, మియాపూర్ డిపోల పరిసర ప్రాంతాల్లోనే తమ కుటుంబాలతో కలిసి స్థిరపడ్డారు.ఇటీవల కూకట్‌పల్లి డిపోలో కొత్తగా ప్రారంభించిన 60 బస్సుల కోసం నియామక ప్రక్రియ చేపట్టగా, మరో 150 మందికి ఉపాధి లభించింది. రాబోయే రెండు సంవత్సరాలలో గ్రేటర్ పరిధిలోకి 2 వేలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే డ్రైవింగ్ రంగంతో పాటు ఇతర విభాగాలలో దాదాపు మరో 5 వేల మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.ఈ ఉద్యోగాలకు ఎంపిక కావాలంటే అభ్యర్థులకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండటంతో పాటు, డ్రైవింగ్‌లో కనీసం 18 నెలలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవం తప్పనిసరి. అర్హత సాధించిన డ్రైవర్లకు హకీంపేట కేంద్రంలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ ఎంపికైన వారికి జిల్లాలతో పోలిస్తే మెరుగైన జీతం, జీరో యాక్సిడెంట్ అలవెన్స్ , ఇతర సదుపాయాలు కల్పిస్తుండటంతో ప్రవాసులు ఇక్కడే స్థిరపడటానికి ఆసక్తి చూపుతున్నారు.

### ఇతర విభాగాలలోనూ అవకాశాలు..

వలం డ్రైవర్లు మాత్రమే కాకుండా టెక్నీషియన్, మెకానిక్, ఛార్జింగ్ స్టేషన్ ఆపరేటర్, మేనేజ్‌మెంట్ (నిర్వహణ) విభాగాలలో కూడా పెద్ద సంఖ్యలో కొలువులు లభిస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులకు ప్రత్యేకమైన బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు ఉంటాయి. కాబట్టి ఈ తరహా వాహనాల సర్వీసింగ్‌లో నైపుణ్యం ఉన్న నిపుణులకు మార్కెట్లో ప్రాధాన్యత , జీతాలు పెరుగుతున్నాయి.గ్రేటర్ పరిధిలోని ఆరు డిపోలలో ఇప్పటికే ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, రాబోయే రోజుల్లో మరిన్ని డిపోలలో ఈ వసతులను విస్తరించనున్నారు. ఈ మౌలిక సదుపాయాల కల్పన , పర్యవేక్షణ కోసం అనుభవజ్ఞులైన నిపుణులను ఆర్టీసీ అధికారులు నియమించుకుంటున్నారు.


## మొబైల్ రీఛార్జ్‌పై మళ్లీ భారం?

నెట్వర్క్ నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని టారిఫ్లను పునఃసమీక్షిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది కూడా టెలికాం సంస్థలు రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచడంతో సాధారణ వినియోగదారులపై అదనపు భారం పడింది. ముఖ్యంగా రోజువారీ డేటా వాడే విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఎక్కువగా ప్రభావితమయ్యారు. ఇప్పుడు మరోసారి ధరల పెంపు జరిగితే నెలవారీ మొబైల్ ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ పెంపు అన్ని ప్లాన్లపై సమానంగా ఉండకపోవచ్చని, ముఖ్యంగా అధిక డేటా వినియోగ ప్లాన్లు, అన్లిమిటెడ్ కాలింగ్ ప్యాకేజీలపై ఎక్కువ ప్రభావం ఉండే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటివరకు టెలికాం కంపెనీల నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, రాబోయే నెలల్లో మొబైల్ రీఛార్జ్ ఖర్చులు పెరిగే అవకాశాన్ని వినియోగదారులు ముందుగానే అంచనా వేసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

## సింగరేణిలో జరిగిన 1600 కోట్ల భారీ కుంభకోణం పై వెంటనే విచారణ జరపాలి

కేంద్రం నుంచి స్పందన లేదు. నిలువలు తనిఖీ చేసే బొగ్గు గనుల శాఖ కానీ...కాగ్ అధికారులు కానీ ఇప్పటిదాకా ఎందుకు తనిఖీలు చేపట్టలేదు. ఈ అంశాన్ని మా పార్టీ లేవనెత్తినా కేంద్రం నుంచి స్పందన లేదు. సింగరేణి బొగ్గు.. తెలంగాణ ప్రజల ఆస్తి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణిని మనుగడనే దెబ్బతీస్తున్నాయి. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి మిలాఖాత్ లేకుంటే వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఒక అఖిల పక్షాన్ని ఆయా గనుల వద్దకు పంపాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాని లేఖలో పేర్కొన్నారు.

## అందరూ నీటిని ఆదా చేయాలి.. ప్లాస్టిక్‌ను నియంత్రించాలి: మంత్రి పొన్నం



హైదరాబాద్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం నాడు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ,హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదు అని ఎవ్వరు అనుకోవద్దు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారు ఈరోజు కూడా మనము అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు విధిగా మొక్కను నాటాలని కోరుతున్నా. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. హైద్రాబాద్ లో అలాంటి పరిస్థితి రావొద్దు అని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈవీ వాహనాలు వాడకం వల్ల పొల్యూషన్ తగించి పర్యావరణాన్ని కాపాడొచ్చు. రెండు వేల మొక్కలు ఈరోజు నాటే కార్యక్రమం జరుగుతుంది. భవిష్యత్ లో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది..అందరూ నీటిని ఆదా చేయాలి. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవు. ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి ఇంట్లో చెట్లు నాటుకోవాలి. ప్లాస్టిక్ ను నియంత్రించాలి. భూమిలో కలిసి పోయే వ్యర్థలను వాడితే మంచిది. నా నియోజకవర్గంలో హోటల్ లలో కూడా స్టీల్ గ్లాస్ లు వాడే విధంగా చర్యలు తీసుకున్నాను. నేను కూడా స్టీల్ గ్లాస్ వాడతాను. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. కుటుంబంలో ఆస్తులు భవిష్యత్ తరాలకు ఇస్తారు..సమాజానికి ఏమి ఇచ్చావు అంటే మంచి నేచర్ ఇచ్చాము అని చెప్పగలగాలి. ఈ ప్రాంతంలో డంప్ యార్డ్ సమస్య నా దృష్టికి తీసుకువచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్లే ఈ డంప్ యార్డ్ సమస్యలు వస్తున్నాయి. ప్లాస్టిక్ వాడము అని ప్రతి ఒక్కరు ప్రమాణం చేసుకోవాలని అన్నారు. .

# "సుస్థిర భవిష్యత్తు కోసం యువత సాధికారత"

## ఇంజనీర్ వేదకుమార్ మణికొండ




ఖైరతాబాద్ : జూన్ 05 ( వాయిస్ టుడే ): ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 సందర్భంగా ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ (FBH) తన 26వ వార్షికోత్సవాన్ని ఈరోజు హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా), తెలంగాణ స్టేట్ సెంటర్ సహకారంతో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డా. రమణ నాయక్ బానోతు, FIE, చైర్మన్, IEI తెలంగాణ స్టేట్ సెంటర్ అధ్యక్షత వహించగా, ఇంజనీర్ వేదకుమార్ మణికొండ, చైర్మన్, FBH సభకు స్వాగతం పలికారు.కార్యక్రమం సంప్రదాయబద్ధంగా ప్రముఖుల చేతుల మీదుగా దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ఆలపించిన స్వాగత గీతం సభికులను ఆకట్టుకుంది.

ప్రొఫెసర్ డా. రమణ నాయక్ బానోతు మాట్లాడుతూ, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) మరియు ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ మధ్య ఏర్పడిన సహకారం పర్యావరణ అవగాహన, సుస్థిర అభివృద్ధి దిశగా ఎంతో ఫలప్రదంగా సాగుతోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా FBH 26వ వార్షిక సంచిక (2025--2026) ను ప్రొఫెసర్ దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సభా వేదికపై ఉన్న ప్రముఖులకు సంచిక ప్రతులను అందజేశారు. ప్రొఫెసర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాల అభివృద్ధి పర్యావరణ పునరుద్ధరణ, సుస్థిర ప్రణాళికలతో అనుసంధానమై ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఇంజనీర్ వేదకుమార్ మణికొండ, అర్బన్ అండ్ రీజినల్ ప్లానర్, ఫోరం స్థాపన నుంచి 26 ఏళ్ల ప్రయాణాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల సమిష్టి కృషితో FBH ఏర్పడిందని తెలిపారు. హైదరాబాద్ నగరం మరియు పరిసర ప్రాంతాలను పర్యావరణ కాలుష్యం నుంచి కాపాడడం, నగర ప్రత్యేకతను భవిష్యత్ తరాలకు అందించడం లక్ష్యంగా ఫోరం నిరంతరం పనిచేస్తోందన్నారు. వాయు, నీరు, నేల నాణ్యత పరిరక్షణ, అడవులు, చెరువులు, బహిరంగ ప్రదేశాల సంరక్షణ, జీవవైవిధ్య రక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, పౌర జీవన నాణ్యత మెరుగుదల వంటి అంశాలపై ఫోరం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న ఫోరం, ఈసారి IEI తెలంగాణ స్టేట్ సెంటర్‌తో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించడం రెండు సంస్థల ఉమ్మడి సంకల్పానికి నిదర్శనమన్నారు. "సుస్థిరమైన, పర్యావరణ హిత భవిష్యత్తు నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకం. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన, జీవనోపయోగమైన హైదరాబాద్ నిర్మాణంలో యువత ముందుండాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీమతి సంఘమిత్రా మల్లిక్, జాయింట్ సెక్రటరీ, FBH, "హమారీ మాంగే పూరీ కరేన్...!" అనే హైదరాబాద్‌పై ప్రత్యేక గీతాన్ని ఆలపించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రొఫెసర్ ఆర్. నర్సింహం పచ్చదనం, జలవనరుల పరిరక్షణ అవసరాన్ని వివరించారు. సాంకేతిక అభివృద్ధి పేరుతో ప్రకృతికి కలిగే నష్టాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డా. చక్రధర్ మాట్లాడుతూ, పర్యావరణానికి హాని కలిగించే కృత్రిమ, జీవక్షయం కాని పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని, జీవవైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, పౌర బాధ్యతలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖీడీఎ వార్షిక సంచిక 2025-2026కు వ్యాసాలు అందించిన రచయితలను ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ టి. వివేక్, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యవర్గ సభ్యుడు; శ్రీ చకిలం వేణుగోపాలరావు, మాజీ డిప్యూటీ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా; శ్రీ పి. నరహరి, పర్యావరణవేత్త; శ్రీ సుబాష్ రెడ్డి; శ్రీ ఎం. పాండురంగారావు, కన్వీనర్, ఇంటాక్ వరంగల్ చాప్టర్; ఆర్కిటెక్ట్ జె. గాయత్రి, ప్రిన్సిపాల్, JBR ఆర్కిటెక్చర్ కాలేజ్ మరియు కన్వీనర్, ఇంటాక్ రంగారెడ్డి జిల్లా చాప్టర్; శ్రీ కమతం మహేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్, జియాలజీ అండ్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్; శ్రీమతి ఫ్రాక్ ఖాదర్, సెక్రటరీ, సొసైటీ టు సేవ్ రాక్స్; డా. జై కిషన్, చైర్మన్, భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్; శ్రీ జి.వి.ఎల్. విజయ్ కుమార్, భూగర్భ శాస్త్రవేత్త; శ్రీ వెంకటేశ్వరరావు, కన్వీనర్, IEI బ్రదర్ వర్గీస్ MSI, సయ్యద్ ఖాలిద్, శ్రీమతి శ్రీలత, శ్రీ మురళి, అడ్వకేట్ మహ్మద్ అఫ్జల్, లయన్ ధనుంజయ, పురావస్తు పరిశోధకుడు బాబ్జీరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో శ్రీ ఎం. హనుమంతరావు, ఉపాధ్యక్షులు, FBH, పర్యావరణ పరిరక్షణలో సమిష్టి కృషి అవసరాన్ని నొక్కిచెబుతూ సమీక్షా ప్రసంగం చేశారు. శ్రీమతి శోభా సింగ్, ప్రధాన కార్యదర్శి, FBH మరియు శ్రీ వెంకటేశ్వరరావు, కన్వీనర్, IEI కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. చివరిగా ప్రొఫెసర్ మాగ్రి రమేష్, గౌరవ కార్యదర్శి, IEI తెలంగాణ స్టేట్ సెంటర్, వందన సమర్పణ చేసి కార్యక్రమాన్ని ముగించారు.



## దుండిగల్ సర్కిల్‌లో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ సమీక్ష సమావేశం

### -- సెన్సస్, వర్షాకాల సన్నద్ధత, పారిశుద్ధ్యంపై అధికారులకు కీలక ఆదేశాలు

కుత్బుల్లాపూర్ జూన్ 5(వాయిస్ టుడే ): దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్, ఐఏఎస్ సమీక్ష సమావేశం దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో గౌరవ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్, ఐఏఎస్ సెన్సస్, ఇంజినీరింగ్, శానిటేషన్ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో సెన్సస్ కార్యక్రమ పురోగతిపై నోడల్ అధికారులు మరియు సూపర్వైజర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సెన్సస్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించి సేకరించిన వివరాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు మార్గదర్శకాలు అందించారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం సమీక్షలో భాగంగా వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా సెల్లార్లను గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే శిథిలావస్థకు చేరుకున్న భవనాలు మరియు ఇళ్లను గుర్తించి, ప్రజల భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ విభాగానికి సంబంధించి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్ , డిప్యూటీ ఇంజనీర్లు శ్రీమతి పాపమ్మ , శ్రీ అన్వేష్ రెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ సురేందర్ నాయక్ , అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్‌పార్క్‌లో మొక్కలు నాటిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 05(వాయిస్ టుడే ): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్‌పార్క్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు హనుమంతరావు ట్రెజరర్ రవి కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి సామాజిక బాధ్యత. భూమిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమే. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం, నీటిని ఆదా చేద్దాం, ప్రకృతిని సంరక్షిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని పెంచితే రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలం" అని అన్నారు.

పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి వనరుల క్షీణత మానవాళికి ప్రమాదకరంగా మారుతున్నాయని, అందువల్ల ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "రెడ్యూస్ ప్లాస్టిక్ -- సేవ్ వాటర్ -- సేవ్ నేచర్ " అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. "మొక్క నాటుదాం... ప్రకృతిని కాపాడుదాం... హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములం అవుదాం" అని వీరారెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నాగారం, జూన్ 5:-(వాయిస్ టుడే): మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో మరియు నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ పర్యవేక్షణలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా నాగారం డివిజన్ రాంపల్లి భరత్ నగర్‌లో శుక్రవారం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారతదేశాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, సుపరిపాలన, ప్రజల శ్రేయస్సు, దేశ భద్రత మరియు దేశ సమైక్యతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారని, అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడితే ఆ పర్యావరణం మనకు ఎల్లప్పుడూ అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో తమ పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా చెట్లు నాటి, ఆ చెట్లను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ సెల్ కో-కన్వీనర్ మునిగంటి సురేష్, మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోనే శ్రీనివాస్, బుధవరం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యాంసుందర్ శర్మ, బొమ్మిడి బుచ్చిరెడ్డి , మాజీ ఎంపీటీసీ బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామారం మహేందర్ గౌడ్ నక్క కిషోర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్ రావు, కీసర మండల డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వల్లల శ్రీనివాస్ గౌడ్, రామారం గిరి గౌడ్, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, భరత్‌నగర్ కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి మరియు బీజేపీ నాయకులు, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ

నాగారం, జూన్ 5 (వాయిస్ టుడే): పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, స్ఫూర్తి గ్రూప్ మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించేందుకు శుక్రవారం ర్యాలీని నాగారంలో నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం దీని ప్రధాన లక్ష్యం. పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు వంటి సమస్యల వల్ల ప్రకృతికి ముప్పు ఏర్పడుతోంది. చెట్లు నాటడం, నీటిని పొదుపుగా వినియోగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన భూమిని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. "పర్యావరణాన్ని కాపాడుదాం -- భవిష్యత్తును రక్షిద్దాం" అనే సందేశంతో దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కీసర రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో పెరిగిన భూముల రేట్లు అమలు

నాగారం, జూన్ 5:-(వాయిస్ టుడే): మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కీసర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలోని భూముల మార్కెట్ విలువలు జూన్5, 2026 నుంచి పెరిగాయి. రిజిస్ట్రేషన్ శాఖ కొత్త మార్కెట్ వాల్యూలను అధికారికంగా ప్రకటించింది. కొత్త విలువల ప్రకారం లోపలి రోడ్లపై ఎక్కువ గ్రామాల్లో గజం రూ.3500 ఉండగా, రాంపల్లి లోపలి రోడ్డుపై రూ.4800కి చేరింది.

**మెయిన్ రోడ్లపై టాప్ రేట్లు:**

రాంపల్లి టు నాగారం, రాంపల్లి టు ఘట్కేసర యార్డు రూ.7900/- .

రాంపల్లి టు చెర్లపల్లి, రాంపల్లి టు కీసర వరకు యార్డు రూ.6300/-.

చీర్యాల, కీసర, అహ్మద్గూడ మెయిన్ రోడ్లు, ా== వెంబడి యార్డు రూ.5100/-.

బోగారం, బాదిశేగుడ, ధర్మారం, గోడుమకుంట, హరిదాస్పల్లి, కుందనపల్లి, నర్సంపల్లి మెయిన్ రోడ్లు యార్డు రూ.4100/-.

కీసర టు అహ్మద్గూడ రోడ్, కీసర టు ఘట్కేసర్ రోడ్, కీసర టు కీసరగుట్ట రోడ్, కీసర టు షామీర్పేట్ రోడ్, మెయిన్ రోడ్లపై రూ.5100/- గా నిర్ణయించారు.

అంకిరెడ్డిపల్లిలో మాత్రం మెయిన్ రోడ్డుపై రూ.3400/- తో అత్యల్పంగా ఉంది. ా== పరిధిలో భూములకు డిమాండ్ పెరగడం, అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో మార్కెట్ విలువలు పెరిగినట్టు రిజిస్ట్రేషన్ అధికారులు చెబుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ భారం కూడా పెరిగే అవకాశం ఉంది. కీసర సబ్ రిజిస్ట్రేషన్ భూముల మార్కెట్ విలువ పెంపు రాంపల్లి మెయిన్ రోడ్ రూ.7900/.లకు పెరిగాయి.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

కుత్బుల్లాపూర్ జూన్05( వాయిస్ టుడే ) అసభేటీస్ కాలినీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సిఎంసీ యు బి డి బృందం పార్క్ నెం. 2లో క్రింది మొక్కలను నాటింది: యాప నాగవల్లి ఉసిరి తుమ్మ చెట్టు ఈ సందర్భంగా మనమందరం పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ మరియు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిజ్ఞ చేశాము. మన కాలనీలోని ప్రతి ఒక్కరూ ఈ సంకల్పంలో భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. యు బి డి డైరెక్టర్ -- రమేష్ యు బి డి మేడమ్ -- శివ జ్యోతి ప్రియాంక మనమందరం కలిసి ఈ మొక్కలను సంరక్షిస్తూ, రాబోయే తరాలకు పచ్చని వారసత్వాన్ని అందిద్దాం. మొక్క నాటుదాం -- రేపటి భవిష్యత్తును కాపాడుదాం మన కాలిని మన బాధ్యత.. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## జూన్ 8వ తేదీన బాచుపల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు

### సభ స్థలాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుత్బుల్లాపూర్ జూన్ 05(వాయిస్ టుడే ): ఈ పరిశీలన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ, కుకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే డీసీసీ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభా ప్రాంగణ ఏర్పాట్లు, భద్రత, వేదిక నిర్మాణం, ప్రజలకు సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఫ్లవర్ ప్రభోస్తవం కార్యక్రమం ఘనంగా జరగనుందని నాయకులు తెలిపారు.

వాయిస్

హైదరాబాద్
శనివారం 6 జూన్ 2026



## తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య వేదిక కొత్త రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కూకట్ పల్లి : జూన్ 5(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం నిన్న సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించబడింది. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్. చంద్ర రెడ్డి ఎన్నికయ్యారు. సహా అధ్యక్షులుగా కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి డాక్టర్ పట్లొల్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీగా కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి చందిరి కొండల్ రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద రెడ్డి కుటుంబ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ పంచాయతీ స్థాయిల వరకు ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పని చేస్తామని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరే విధంగా ఐక్య వేదిక కమిటీ కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.



## కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

### – బండి రమేష్ హాజరు

కూకట్ పల్లి : జూన్ 5(వాయిస్ టుడే) : కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గాభవన్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మయ్యతో కలిసి కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు సముచిత గౌరవం లభిస్తుందని తెలిపారు. వారి సేవలకు గుర్తింపు ఇచ్చేలా తాను తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త, నాయకుడికి భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయని, అందుకే ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సాయిబాబా చౌదరి, ధర్మ రావు, మస్తాన్ రెడ్డి, కనకయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, కామినేని వాసు, మేకల మహేష్, నసీర్, మోహన్ నాయక్, బండి సుధా, సంధ్య, కల్పన, అపర్ణ, జయలక్ష్మి, రాజేశ్వరి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, దానలక్ష్మి, రజని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు భారీ ఏర్పాట్లు - బండి రమేష్ పిలుపు

కూకట్ పల్లి : జూన్ 5(వాయిస్ టుడే): మియాపూర్‌లో 8వ తేదీ సాయంత్రం 5 గంటలకు రూ.161 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవనానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మియాపూర్‌లోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ చల్ల నర్సింహారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నాచారంలో గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మాకే నాంపే ఏక్ పెడ్





నాచారం (వాయిస్ టుడే): 12 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా "మాకే నాంపే ఏక్ పెడ్" (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా నాచారం లో నిర్వహించిన వృక్షారోపణ. ఘనంగా 'మాకే నాంపే ఏక్ పెడ్' కార్యక్రమం: పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత -- పోతగాని గోపాల్ గౌడ్

కేంద్రంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని ప్రభుత్వం 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని, దేశవ్యాప్త పిలుపులో భాగంగా మేడ్చల్ అర్బన్ జిల్లాలో "మాకే నాంపే ఏక్ పెడ్" (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ గారు స్వయంగా మొక్కలు నాటి, నీళ్లు పోశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మాకే నాంపే ఏక్ పెడ్' కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. కన్నతల్లిని ఎంతగా గౌరవిస్తామో, మనకు ప్రాణవాయువును ఇచ్చే ప్రకృతిని కూడా అంతే గౌరవించాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు." పర్యావరణ పరిరక్షణ--జీవన వేదం: పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) బారి నుంచి మానవాళిని కాపాడుకోవాలంటే మొక్కలు నాటడం ఒక్కటే ఏకైక మార్గమని గోపాల్ గౌడ్ స్పష్టం చేశారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడం మన కర్తవ్యమన్నారు. 12 ఏళ్ల ప్రగతి ప్రస్థానం: గత 12 ఏళ్లలో మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు, అడవుల పెంపకానికి పెద్దపీట వేసిందని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద కనీసం ఒక మొక్కనైనా నాటాలని, కేవలం నాటడమే కాకుండా అది వృక్షంగా మారేంత వరకు సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని జిల్లా ప్రజలకు, యువతకు, పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లం చంద్రమౌళి, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి,జవాజీ శ్రీధర్ రెడ్డి, గంధ మల్ల గోపి, మోర నర్సింహారెడ్డి, చంద్రయ్య,వెంకటరెడ్డి, వెంకన్న, ఆంజనేయులు, సుభాష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఏక్ పేడ్ మా కే నామ్...

## పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్క నాటిన మేకల హర్షకిరణ్

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బౌధనగర్ డివిజన్ ఎల్. నారాయణ నగర్‌లో "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా ఈరోజు మేకల హర్షకిరణ్ డివిజన్ నాయకులతో కలిసి మొక్కను నాటారు. జన్మనిచ్చిన అమ్మను స్మరించుకుంటూ, రాబోయే తరాలకు పచ్చని పర్యావరణాన్ని కానుకగా ఇవ్వడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక మొక్క ను నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ డివిజన్ అధ్యక్షుడు హనుమంతు ముదిరాజ్, యాదమ్మ , మమత ,ప్రమీల ,శాంతమ్మ ,సావిత్రి ,దేవిక, పద్మ , సుమలత తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు ఆర్యవైశ్య సంఘం విశేష కృషి

### తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాధి లక్ష్మీనారాయణ



హైదరాబాద్, జూన్ 05: సమాజ శ్రేయస్సుకు ఆర్యవైశ్య సంఘం చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాధి లక్ష్మీనారాయణ అన్నారు. ఆర్యవైశ్య సంఘం, ఇసామియాబజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన శుక్రవారం చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని 30 మంది పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, నగదు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజంలో పేద, బడుగు వర్గాల సంక్షేమానికి పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ఆర్యవైశ్య సంఘం తనవంతు సమాజ సేవ చేస్తుందని అన్నారు. పిల్లలకు పుస్తకాల పంపిణి, చలికాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్య సంఘం నిరంతరం సమాజ సేవ చేస్తూ సమాజ అభ్యున్నతికి విశేష కృషి చేస్తుందని అన్నారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు, ఇలా ప్రత్యేక రోజుల్లో పార్టీల పేరుతో వేలకు వేలు వృదా ఖర్చు చేయకుండా ప్రతి ఒక్కరూ ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో దాతలు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభఅధ్యక్షుడు కూన వెంకట గోపాల కృష్ణ, కల్వకుంట్ల సందీప్, పోలిటికల్ కమిటీ చైర్మన్ ఆగిరి వెంకటేష్, ఆర్య వైశ్య సంఘం ఇసామియాబజార్ ప్రధానకార్యదర్శి గాదే మహేష్, కోశాధికారి కొక్కొండ నిఖిలేశ్వర్, కొమ్మిరిశెట్టి అనిల్ కుమార్, విప్పల అనిల్ కుమార్, ఎర్రం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట మున్నూరు కాపు టవర్స్ అభివృద్ధికి ఐక్యవేదిక కృషి

### ఆత్మగౌరవ భవన నిర్మాణానికి అన్ని సంఘాల భాగస్వామ్యం అవసరం : కొండా దేవయ్య పటేల్



హైదరాబాద్, జూన్ 5 (వాయిస్ టుడే): కోకాపేటలోని మున్నూరు కాపు టవర్స్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ మున్నూరు కాపు సంఘాలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం మున్నూరు కాపుల ఆత్మగౌరవానికి ప్రతీకగా కోకాపేటలో 5 ఎకరాల భూమి, రూ.5 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తు చేశారు. అయితే కొంతమంది వ్యక్తుల స్వార్థపూరిత వైఖరి, ఒంటెద్దు పోకడల కారణంగా ఆ ఆత్మగౌరవ స్థలం నేడు అనాథగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది సభ్యులతో ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 కోట్లతో పాటు దాతల నుంచి సేకరించిన కోట్ల రూపాయల నిధుల వినియోగంపై పూర్తి స్థాయిలో లెక్కలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ నాలుగు సార్లు భూమిపూజలు చేసినప్పటికీ, ఇప్పటి వరకు కనీసం ఒక పిల్లర్ కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేకపోయారని విమర్శించారు. ఇప్పటి వరకు వారు అభివృద్ధి పనులు చేపడతారనే నమ్మకంతో సహనం పాటించామని, కానీ మున్నూరు కాపు సమాజానికి చెందిన సామాన్య ప్రజలు తమ వద్దకు వచ్చి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కోకాపేట టవర్స్ ప్రాజెక్టు కొద్దిమందికి కాకుండా మొత్తం మున్నూరు కాపు సమాజానికి చెందేలా, అన్ని సంఘాల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ సంక్షేమ, అభివృద్ధి సంఘాల నాయకులతో కలిసి అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్యను కలిసి ప్రస్తుత పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. కోకాపేట టవర్స్ అభివృద్ధి కోసం అన్ని సంఘాలను ఒకే వేదికపైకి తీసుకురావాలని కోరినట్లు



చెప్పారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్ (జేవీఆర్) మాట్లాడుతూ, మున్నూరు కాపు సమాజ హక్కులు, సంక్షేమం, విద్యా మరియు ఆర్థిక అభివృద్ధి కోసం అన్ని సంఘాలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అపెక్స్ కమిటీని ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పటేల్స్ అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి సైదయ్య నాయుడు, జీహెచ్ఎంసీ అధ్యక్షుడు మహేందర్ పటేల్, మున్నూరు కాపు సంగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ పటేల్, మున్నూరు కాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్ తో పాటు పలు సంక్షేమ సంఘాల అధ్యక్షులు, నాయకులు అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు.

మున్నూరు కాపు సంఘాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు జూన్ 9, 2026 (మంగళవారం) కోకాపేటలో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అన్ని సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఐక్యవేదిక ఏర్పాటుతో పాటు ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు కొండా దేవయ్య పటేల్ వెల్లడించారు. "మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనం ఏ ఒక్కరి సొత్తు కాదు. అది మొత్తం సమాజానికి చెందిన ఆస్తి. అన్ని సంఘాలను కలుపుకొని ఐక్యవేదిక ద్వారా పారదర్శకంగా భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

# పచ్చని పర్యావరణం.. భావితరాలకు అమూల్యమైన వరం

హనుమకొండ, జూన్ 05: పచ్చని పర్యావరణమే భావితరాలకు మనం అందించగలిగే అమూల్యమైన వరమని,నేటి తరం చేపట్టే పర్యావరణ పరిరక్షణ చర్యలే రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన జీవనాన్ని అందిస్తాయని బిర్లా విద్యా సంస్థల చైర్మన్, వరంగల్, హనుమకొండ జిల్లాల టీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బిర్లా విద్యా సంస్థల చైర్మన్, టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇంచార్జ్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. బిర్లా ఓపెన్ మైండ్స్(ఇంటర్నేషనల్ స్కూల్) ఆవరణలో 'మొక్క''ను నాటి, పర్యావరణ ప్రాధాన్యతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్ రావు పర్యావరణ పరిరక్షణపై కీలక సందేశం ఇచ్చారు. ప్రకృతిని కాపాడటం అనేది కేవలం ఒక బాధ్యత మాత్రమే కాకుండా, భావితరాలకు అందించే అమూల్యమైన కానుక అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత, అడవుల నిర్మూలన వంటి సమస్యలు మానవాళి మనుగడకే సవాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో ప్రకృతి వనరుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణ



సమతుల్యతను కాపాడుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక 'మొక్క''ను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాలకే పరిమితం కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి భాగస్వామి కావాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం, చెట్లను పెంచడం, పునర్వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయవచ్చని తెలిపారు. ప్రకృతిని రక్షించడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చని పరిసరాలను అందించగలమని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ప్రకృతి సంరక్షణను జీవితంలో భాగంగా మార్చుకోవాలని డాక్టర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు.

### నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలు

నేటి విద్యార్థులే రేపటి దేశ నిర్మాతలు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. పుస్తకాలలో మాత్రమే కాదు, ఆచరణలో కూడా ప్రకృతి ప్రేమను అలవర్చుకోవాలని, చెట్లను కాపాడటం, నీటిని పొదుపుగా వినియోగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చిన్న చిన్న చర్యలే భవిష్యత్‌లో పెద్ద మార్పులకు దారి తీస్తాయని బిర్లా ఓపెన్ మైండ్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు సూచించారు.

## పర్యావరణ రక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలి
### కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జూన్ 05(వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణకు మనమందరం బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక, అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని డీర్ పార్కులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.వచ్చే నాలుగు నెలల్లో విరివిగా మొక్కలు నాటేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. నాణ్యమైన మొక్కలను నర్సరీలో పెంచుతున్నామని అన్నారు.కాలుష్య రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు కోసం మొక్కలు నాటినట్లు మనం భావితరాల కోసం మొక్కలు నాటి మంచి వాతావరణం అందించాలని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలిక పరిధిలో ఆరు నర్సరీలు ఏర్పాటు చేశామని ఇంటింటికి మొక్కలు అందిస్తామని 7.50 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ మాట్లాడుతూ అవర్ క్లైమేట్ అవర్ ఫ్యూచర్ నేచర్ ఈజ్ ఇన్స్పిరేషన్ అని థీమ్ తో ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పార్కుల్లో మొక్కలు నాటాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు పాఠశాలల్లో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ లోనే వినియోగిస్తున్నట్లు తెలిపారు. మనం ఏదోరకంగా పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించడం ముఖ్యమని కాంక్రీట్ జంగిల్ కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. అనంతరం పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగంతో నష్టాలు,పచ్చదనం ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## బీఎస్ఎన్ఎల్ సేవలు జనబాహుళ్యానికి మరింత విస్తరించాలి : ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, జూన్ 5 (వాయిస్ టుడే): భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలు జనబాహుళ్యానికి అందుబాటులో ఉండేలా మరింత విస్తృతపర్చాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. గురువారం ఖమ్మంలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా సలహా సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాల్లో వేగంగా చోటుచేసుకుంటున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బీఎస్ఎన్ఎల్ అందిపుచ్చుకుని ప్రైవేట్ టెలికం సంస్థలకు ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, పల్లెలు, తండాలు, గూడెలకు కూడా బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంతో పాటు 5జీ సేవలను వేగంగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదనపు టవర్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరుకు సంబంధించి పార్లమెంటులో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. సమావేశానికి విచ్చేసిన ఎంపీకి బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి. వెంకటేశం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.



## బూరుగుపల్లిలో చొప్పదండి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

బోయినపల్లి జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూరుగుపల్లి లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు కొలుపుల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

కరీంనగర్, జూన్ 05(వాయిస్ టుడే): చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్ట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పడాల రాహుల్,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణులు, అభిమానులను కలుసుకునేందుకు డీసీసీ కార్యాలయానికి విచ్చేయగా,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పుష్ప



గుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వైద్యుల అంజన్ కుమార్,కొరివి అరుణ్ కుమార్,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ముత్యం శంకర్,ఇమ్రాన్ మాట్లాడుతూడా.మేడిపల్లి సత్యం ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యమ నాయకునిగా కీలక పాత్ర పోషించారని,విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాజకీయ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.చొప్పదండి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.డా.మేడిపల్లి సత్యం ప్రజల ఆశీస్సులతో మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా ఉంటూ ప్రజాసేవలో కొనసాగాలని నాయకులు,కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్,పులి ఆంజనేయులు గౌడ్,బానోతు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్,వెన్న రాజ మల్లయ్య,సరిల్ల ప్రసాద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆరేపల్లి రాజేందర్, వెన్నం రజిత రెడ్డి,దండి రవీందర్,కర్రె పావని,షబానా, హసీనా,పడాల అజయ్ గౌడ్, ములకల కవిత,వంగల విద్యాసాగర్, బషీరుద్దీన్,జీడి రమేష్, మిరాజ్, కుంభాల రాజ్ కుమార్,గోపాల్ రెడ్డి, ఉప్పరి విశాల్, జివిస్ ఆనంద్,ఫహాద్, అస్తపురం తిరుమల,ఎజ్రా,మాసూమ్ ఖాన్, మొసర్ల రామ్,రెడ్డి జ్యోతి రెడ్డి జీలకర్ర రమేష్, సోహెల్,గడప శ్రీనివాస్,కుర్ర పోచయ్య,హసీనా, పెంట శేఖర్,ఈశ్వరి పాల్గొన్నారు.

## బీసీలను అభివృద్ధి భాగస్వాములుగా గుర్తించాలి
### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, జూన్ 05: తెలంగాణలో బీసీలను జనాభా పరంగా మాత్రమే కాకుండా అభివృద్ధి భాగస్వాములుగా గుర్తించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అభివృద్ధిలో బీసీలు కేవలం ఓటు బ్యాంకు మాత్రమే కాదని, వారు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి వారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి వ్యాపారం వరకు, చేతి వృత్తుల నుంచి సేవా రంగంలో బీసీల పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీసీలకు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి యూనిట్లు, ప్రత్యేక రుణ పథకాలు ప్రకటించినా అర్హులైన లబ్ధిదారుల సంఖ్యతో పోలిస్తే సహాయం పొందిన వారి సంఖ్య చాలా తక్కువగా వందల సంఖ్యలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్లు కేవలం ప్రభుత్వాల రాజకీయ ప్రచార సాధనాలుగా మారిపోయాయనే అభిప్రాయం సర్వత్రాఉందని అన్నారు. ఎన్నికల ముందు భారీ ప్రకటనలు చేయడం, తరువాత అమలులో నిర్లక్ష్యం చూపడం గత కొన్నేళ్లుగా కనిపిస్తోందని అన్నారు. కార్పొరేషన్లకు పూర్తి స్థాయి చైర్మన్లు, బోర్డులు లేకపోవడం, సిబ్బంది కొరత, పరిపాలన జాప్యాలు కూడా పనితీరును ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. బీసీ కార్పొరేషన్లు బలహీనంగా ఉంటే సామాజిక న్యాయం అసంపూర్తిగానే మిగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్లను నిజమైన సాధికారత వేదికలుగా మార్చగలిగితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ లక్ష్యం సార్థకమవుతుందని అన్నారు. లేకపోతే బీసీ కార్పొరేషన్లు ప్రజల ఆశల చరిత్రలో మరో అసంపూర్తి అధ్యాయంగానే మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి బీసీ కార్పొరేషన్ల బలోపేతానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు
### రక్త దానం,ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు
### మరిన్ని పదవులు చేపట్టాలని నాయకుల ఆకాంక్ష

బోయినపల్లి జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, రక్తదానాన్ని నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రముతో పాటు ఆయా గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మన బోయిన సువిన్ యాదవ్ ఆధ్వర్యం లో మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు, అంతకు ముందు తడగొండలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాంధాల వరుణ్ ఆధ్వర్యంలో వరదవెల్లిలో దాదాపు 20 మందికి పైగా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదానం చేశారు. బోయిన్పల్లి మండల కేంద్రంలోని శివాలయంలో ఏఎంసీ చైర్మన్ బోయిన ఎల్లేష్ యాదవ్ సర్పంచ్ నల్లమోహన్ లు నాయకులతో కలిసి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,వైస్ ఛైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మి పతి గౌడ్,సర్పంచులు భీమిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, నల్లమోహన్, ఉయ్యాల శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంబ లక్మీ రాజం, పిట్టల రమేష్, ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి,ఒంటెల గోపాల్ రెడ్డి, మెరుపుల జలంధర్,కొలుపుల ప్రవీణ్, కొప్పుల నగేష్,చక్రి, అనంతల సాయి కృష్ణ ఉన్నారు.



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకొని వరదవెల్లిలో రక్తదానం చేసిన అభిమానులు

బోయినపల్లి జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లి లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మన బోయిన సువిన్ యాదవ్ ఆధ్వర్యం లో గ్రామ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు మాశీదాల వరుణ్ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే సత్యం అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు ఈ సందర్భంగా సువీన్ యాదవ్ వారిని అభినందించి వారికి పళ్ళను జ్యూస్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోట్ల వెంకటేశం, నాగుల సాంబయ్య, మందాల వంశీ, వల్లంపట్ట నాగరాజు తదితరు ఉన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 6 జూన్ 2026



## ఘనంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

### శివాలయంలో ప్రత్యేక పూజలు

బోయినపల్లి జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు బోయినపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శివాలయంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్ లు కాంగ్రెస్ నాయకుల తో కలిసి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరిన్ని జన్మదినాలు జరుపుకుంటూ అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,వార్డు సభ్యులు బొజ్జ నరేష్ ,నాయకులు పిట్టల రమేష్, మెరుపుల జలంధర్, కొప్పుల నగేష్,ఆత్మ కమిటీ మెంబర్ గుంటి తిరుపతి, కన్నం రాజు, అనంతుల సాయి కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పోత్తూరి మహేందర్,బోయిని మల్లేశం,తదితరులు ఉన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా.. ఈవిఏం గోదాం తనిఖీ

కరీంనగర్, జూన్ 04(వాయిస్ టుడే): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా అన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బందితో కలసి తనిఖీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా మాట్లాడుతూ ఈవిఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలనీ సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదులను వివి ప్యాట్ స్టోరేజీ విధానాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదరపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏన్,వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్,సిపిఎం పార్టీ ప్రతినిధి డి నరేష్ పటేల్, ఏఐఎంఐఎం పార్టీ ప్రతినిధులు సయ్యద్ ఇబ్రహీం,మాజిద్ హుస్సేన్, బిజెపి పార్టీ ప్రతినిధి బి సాయికృష్ణ ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన వరి ధాన్యం కొనుగోళ్లు

### ఏడు గ్రామాల్లో 1,657 మంది రైతుల నుంచి 79,413 క్వింటాళ్ల ధాన్యం సేకరణ

### రైతుల ఖాతాల్లో రూ.18.81 కోట్లకు పైగా జమ -- ఏపీఎం మందల రజిత

చిగురుమామిడి, జూన్ 5 (వాయిస్ ఆఫ్ ప్రజలు): చిగురుమామిడి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయని ఐకెపి ఏరియా ప్రాజెక్టు మేనేజర్ (ఏపీఎం) మందల రజిత తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం సాకారమైందని ఆమె పేర్కొన్నారు. మండలంలోని బొమ్మనపల్లి, చిగురుమామిడి, గాగిరెడ్డిపల్లె, ఇందుర్తి, కొండాపూర్, ఓగులాపూర్, ఉల్లంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మొత్తం 1,657 మంది రైతుల నుంచి 79,413 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించినట్లు వెల్లడించారు.

గ్రామాల వారీగా కొనుగోళ్ల వివరాలు ఇలా ఉన్నాయి:

బొమ్మనపల్లి -- 12,900 క్వింటాళ్లు
చిగురుమామిడి -- 18,156 క్వింటాళ్లు
గాగిరెడ్డిపల్లె -- 6,119 క్వింటాళ్లు
ఇందుర్తి -- 12,136 క్వింటాళ్లు
కొండాపూర్ -- 13,981 క్వింటాళ్లు
ఓగులాపూర్ -- 6,120 క్వింటాళ్లు
ఉల్లంపల్లి -- 10,000 క్వింటాళ్లు



కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో ఇప్పటికే చెల్లింపులు పూర్తయ్యాయని రజిత తెలిపారు. మొత్తం రూ.18,81,63,692లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, హమాలీ కార్మికులు, రైతులు, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల సంక్షేమం, వారి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమం చిగురుమామిడి మండలంలో ఆదర్శవంతంగా అమలైందని స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐకెపి సిబ్బంది సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని వారు పేర్కొన్నారు. "రైతు శ్రమకు తగిన గౌరవం -- ప్రభుత్వ మద్దతుతో విజయవంతమైన ధాన్యం కొనుగోలు" అనే నినాదానికి చిగురుమామిడి మండలం నిదర్శనంగా నిలిచిందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# అమ్మ పేరుతో మొక్కను నాటడం మహత్తర కార్యక్రమం

### అస్థిరత,ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో దేశ ప్రజల రక్షణే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర



తిమ్మాపూర్,జూన్ 05(వాయిస్ టుడే): పర్యావరణాన్ని రక్షించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ "మాకే నామ్ పర్ ఏక్ పేడ్ "(అమ్మ పేరుతో ఒక చెట్టు,)అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం,అమ్మ గౌరవార్థం, జ్ఞాపకార్థం ఒక చెట్టును పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనను ప్రజల్లో మోది రేకెత్తించారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని మోదీ పిలుపుమేరకు మాకే నామ్ పర్ ఏక్ పేడ్ (అమ్మ పేరుతో ఒక మొక్క )నాటే కార్యక్రమం అలుగునూర్ పరిధిలోగల 133,134 పోలింగ్ బూత్ లో చేపట్టారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో బిజెపి శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టిందని,ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు.ముఖ్యంగా ప్రపంచంలోని అనేక దేశాలు విపరీతమైన సమస్యలతో కోట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. ప్రధానంగా ప్రపంచంలోని పలు దేశాలు యుద్ధాలు,ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వ దూరదృష్టి వల్లే భారతదేశం ఆర్థికంగా స్థిరంగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయంగా సామాన్యులపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార సంక్షోభం తలెత్తే అవకాశాలు ఉన్నా,దేశంలో ఉన్న 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తూ 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' ద్వారా మోదీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఉన్నా, అంతర్జాతీయ వేదికలపై మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాత్మక విదేశాంగ విధానం వల్ల దేశ సార్వభౌమాధికారానికి ఎటువంటి ఢోకా లేకుండా పోయిందని కొనియాడారు.అంతర్జాతీయ కంపెనీలు భారత్ వైపు చూసేలా 'మేక్ ఇన్ ఇండియా' పరిధిని పెంచుతూ, భవిష్యత్తులో రాబోయే ఆర్థిక సవాళ్లను తట్టుకునేలా దేశీయ పరిశ్రమలను కేంద్రం బలోపేతం చేస్తోందని ఆయన వివరించారు.

ప్రపంచంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు వీలుగా దేశాన్ని మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధం చేసిందని,ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని బొంతల కళ్యాణ్ చంద్ర స్పష్టం చేశారు.అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు సామాన్యుల ఆర్థిక భద్రత కోసం ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు.ముఖ్యంగా బంగారంపై మితిమీరిన పెట్టుబడులు పెట్టడం కంటే దేశీయ పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా అటు కుటుంబానికి,ఇటు దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.ఆర్థిక భద్రతకు పొదుపే మార్గం అని,కేవలం బంగారం రూపంలోనే కాకుండా బ్యాంకులు, ప్రభుత్వ పొదుపు పథకాల ద్వారా డబ్బును దాచుకోవడం వల్ల ఆపత్కాలంలో త్వరగా ఉపయోగపడుతుందని తెలిపారు. భారతీయులు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడం వల్ల విదేశాల నుండి దిగుమతులు పెరిగి దేశ కరెన్సీపై భారం పడుతుందని,అదే సొమ్మును పొదుపు రూపంలో పెడితే దేశాభివృద్ధికి ఉపయోగపడుతుందని వివరించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ ప్రజల రక్షణ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా తెలంగాణ విభజన రాజకీయాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రాంతీయ విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాజకీయాలు చేస్తుందని,ఇది తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదన్నారు. జనసేన అధినేత,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,మంత్రులు,కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. ప్రభుత్వం విధించిన ఆంక్షలు, నిర్బంధాలతో తెలంగాణలో స్వేచ్ఛాయుత వాతావరణం లేదనే భావన ఏర్పడుతుందని ఏర్పడుతుందని,దీనివల్ల తెలంగాణ భవిష్యత్తుకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమేననే విషయాన్ని మరిచి కాంగ్రెస్ నేతలు మాట్లాడడం హాస్యాస్ప దమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు చిందం అంజి,నాయకులు కొత్తూరి శ్రీనివాస్,జయంత్,సాయి పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర స్టేట్ సెక్రటరీ శ్రీ గోవింద నాగరాజు



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 05 : అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర స్టేట్ సెక్రటరీ జివిఎన్ఆర్ టీవీ అధినేత గోవిందు నాగరాజు దళితరత్న అవార్డు కు ఎన్నికైనారు. భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత ప్రజ్ఞశాలి అఖండ విప్లవ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డుకు అయన పేరు ను ప్రకటించడం జరిగింది. గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ ఆశలతో అంబేద్కర్ సిద్ధాంతాన్ని నమ్మి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు తన వంతు సేవలను అందించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ను గోవింద నాగరాజు కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత సేన తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ప్రముఖ అంబేద్కర్ వాది నిరంతరం 14 గంటలు అంబేద్కర్ సిద్ధాంతాలు ప్రసంగించి వరల్డ్ గిన్నిస్ బుక్ అవార్డు సాధించిన జె బి. రాజు, ప్రముఖ ప్రజా గాయకుడు సినీ గేయ రచయిత మూలవాసుల సిద్ధాంతకర్త విశ్వకవి గంగాధరి మాస్టర్ జి, అలాగే హైకోర్టు సీనియర్ అడ్వకేట్ తలకల రాజు, మరియు కో చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ నెంబర్ దోమేటి సుదర్శన్ బాబు ల చేతుల మీదుగా గోవిందా నాగరాజు దళితరత అవార్డు తీసుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పోతరాజు అమృత కుమార్, విశ్వజన కళామండలి జాతీయ ఉపాధ్యక్షుడు కళా రంగ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, బహుజన మహిళ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు కందుల ధనలక్ష్మి, టి యు జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి మహేందర్ విశ్వజన కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్రాటి పుష్ప, టి యు జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల పోచయ్య, రిటైర్డ్ ఎస్సై విశ్వజన కళామండలి అడ్వైజర్ ఎంఎంఎస్ నాయకులు,అంబేద్కర్ వాదులు మరియు దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు మహిళా సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## మే ఫ్లవర్ జూన్‌లో వికసించింది

తొర్రూరు, జూన్ 5 వాయిస్ టుడే : తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ లో నివాసముంటున్న తిరునగరి చూడామణి , లక్ష్మీనరసయ్య ఇంట్లో అరుదైన మే పుష్పం జూన్ నెలలో శుక్రవారం వికసించింది.ఈ పుష్పం చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది.ఈ పుష్పాన్ని శాస్త్రీయ పరిభాషలో స్కాడోక్సస్ మల్టిఫ్లోరస్ అని,బ్లడ్ లిల్లీ లేదా ఫుట్ బాల్ లిల్లీ అని పిలుస్తారు.ఈ పుష్పం ఏడాదికోసారి మాత్రమే ఏప్రిల్ లేదా మే నెలలో పూస్తుంది.ఇంత అద్భుతంగా కనిపించే ఈ పుష్పం కేవలం ఐదు లేదా ఆరు రోజులు మాత్రమే తాజాగా ఉండి ఆపైన వాడిపోతుంది. జూన్ 5 పర్యావరణ దినోత్సవం రోజున ఈ పుష్పం వికసించటం పర్యావరణ ప్రేమికులను అమితంగా ఆకర్షించింది.

# వైఎస్సార్ నగర్ పేదల భూమిని పెద్దల పాలు చేయొద్దు

### రూ.300 కోట్ల ప్రభుత్వ భూమిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి,స్థానిక ఎమ్మెల్యే కన్ను

### గుడిసెవాసులకు తాజా మాజీ కార్పొరేటర్ బెదిరింపు

### స్థలాన్ని ఖాళీ చేయించేందుకు రూ.40 కోట్ల డీల్

### 100 పడకల ఆసుపత్రి, ఐటీఐ, సమీకృత భవనాలు నిర్మించాలి

### వెలుగుమట్ల మాదిరిగా కాజీపేటను మార్చే ప్రయత్నాలు

### ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నేతల హెచ్చరిక



కాజీపేట,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణ కేంద్రంలోని వైఎస్సార్ నగర్ ప్రభుత్వ భూములను ప్రజా అవసరాల కోసమే వినియోగించాలని..వాటిని ప్రైవేట్ వ్యక్తులకు లేదా కోటీశ్వరులకు కట్టబెట్టే ప్రయత్నాలను విరమించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్,నాయకులు శివకుమార్, తండమళ్ల వేణు మాట్లాడుతూ వైఎస్సార్ నగర్‌లో ప్రస్తుతం ఉన్న సుమారు తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమి మార్కెట్ విలువ దాదాపు రూ.300 కోట్లకు పైగా ఉంటుందని వారు పేర్కొన్నారు. తరతరాలుగా ప్రజా ఉద్యమాల ద్వారా కాపాడుకున్న ఈ భూమిని కొందరు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న కాంగ్రెస్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ గుడిసెవాసులను బెదిరించి స్థలాన్ని ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

### తాజా మాజీ కార్పొరేటర్ బెదిరింపులు..

జిల్లా ఇన్‌చార్జి మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కన్ను ఈ భూమిపై పడిందని,వారి ఆదేశాలతో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ వైఎస్సార్ నగర్ గుడిసెవాసులను బెదిరింపులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. పేదలను అక్కడి నుంచి తరలించేందుకు ఒత్తిడి తీసుకొస్తున్నారని, దీనిపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ భూమికి సంబంధించి హైకోర్టులో ఎల్‌జీసీ నంబర్ 6/1993 కేసు కొనసాగుతోందని,కొందరిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు. స్థలాన్ని ఖాళీ చేయించేందుకు రూ.40 కోట్ల డీల్ జరిగినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ భూమిలో ప్రభుత్వ ఐటీఐ, ప్రభుత్వ జూనియర్ కళాశాల,100 పడకల ఆస్పత్రి,ఏసీపీ కార్యాలయం, బస్టాండ్,సమీకృత ప్రభుత్వ భవన సముదాయాలు, చిరు వ్యాపారుల కోసం వాణిజ్య సముదాయాలను నిర్మించాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు. కాజీపేట రైల్వే హబ్‌గా అభివృద్ధి చెందనున్న నేపథ్యంలో ఈ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని కోరారు. దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాల ఫలితంగా ఈ ప్రాంతంలో పేదల గుడిసెలు,దేవాలయం,రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయాలు ఏర్పడ్డాయని..గతంలో టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా అక్కడి పేదలకు పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

### వెలుగుమట్ల మాదిరిగా కాజీపేటను మార్చే ప్రయత్నాలు..

కాజీపేటను ఖమ్మం జిల్లా వెలుగుమట్ల మాదిరిగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన నేతలు,పేదలను కుట్రపూరితంగా తరలించే ప్రయత్నాలను సహించ బోమన్నారు. వైఎస్సార్ నగర్ వాసులకు మేలు జరిగే కార్యక్రమాలకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పేదలకు అన్యాయం జరిగితే ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటాపూర్ రాజు,మర్యాల కృష్ణ, కనకరాజు, రంజిత్,ఎస్.కే. మహమూద్, సారంగపాణి, అఫ్జల్, దశరథం, కుమ్మరి రాజ్‌కుమార్,కిట్టు,రాం చందర్, శేఖర్, కొండ్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## జడ్జి దుర్గం గణేష్



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-05 వాయిస్ టుడే : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో, న్యాయవాదులతో కలిసి జడ్జి గణేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి కి లభించిన విలువైన పర్యావరణం అని, దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ప్రదర్శన. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని, సహజ సంపదను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూగా మొక్కలను నాటాలని ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ, ఎజిపి దూడం ఆంజనేయులు, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పెగడ శ్యామ్ రెడ్డి, కరుణాశ్రీ వెంకట్, సామల రాజేంద్ర ప్రసాద్ పృథ్వీ, గండి శ్రీనివాస్ , కోర్టు సిబ్బంది ఉన్నారు..



# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు శుక్రవారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, న్యాయస్థాన సముదాయం, సంగారెడ్డి నందు మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని శ్రీమతి జి.భవాని చంద్ర గారు, గౌరవనీయ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ఈ రోజున కొన్ని చర్యలు చేపట్టాలి అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు హరిత హారం లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని, భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలు నాటడం జరిగింది.

శ్రీమతి జి. భవాని చంద్ర గారు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సంగారెడ్డి, శ్రీమతి కే జయంతి గారు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సంగారెడ్డి, శ్రీమతి డి మాధవి కృష్ణ గారు మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి సంగారెడ్డి, శ్రీ ఎం సతీష్ కుమార్ గారు నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి సంగారెడ్డి, శ్రీమతి ఆర్ శ్రీలేఖ పోక్సో కోర్టు న్యాయమూర్తి సంగారెడ్డి, శ్రీమతి బి. సౌజన్య గారు, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి, శ్రీ డివిఆర్ తేజో కార్తీక్ గారు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి, శ్రీమతి బి దీప్తి గారు అదనపు సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి, శ్రీమతి సాల్మ ఫాతిమా గారు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి , శ్రీమతి కే ధనలక్ష్మి గారు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి, శ్రీమతి టీ దుర్గా రాణి గారు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం మొబైల్ కోర్టు సంగారెడ్డి, శ్రీమతి అమీషి జాజియాన్ గారు మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం ఎక్సైజ్ కోర్టు సంగారెడి, శ్రీ డి అశోక్ గారు బార్ ఆసోసియేషన్ సెక్రటరీ సంగారెడ్డి అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

తొర్రూరు , జూన్ 5 వాయిస్ టుడే : తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నూతన విద్యార్థుల చేరికకోసం తమ ప్రాంతంలోని రాజీవ్ నగర్,అంబేద్కర్ కాలనీ,రిక్షాకాలనీల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన అల్పాహార పథకం,స్టూడెంట్స్ స్పెషల్ కిట్ వితరణ,ప్రీ ప్రైమరీ పాఠశాల అనుమతితో పాటు గత విద్యా సంవత్సరం ఈ పాఠశాల నుండి 11 మంది గురుకుల పాఠశాలకు ఎంపికైన విషయాలను,ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో కృత్యాధర బోధన తదితర పాఠశాల ప్రత్యేకతల్ని తెలియజేస్తూ, తమ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులను కోరుతూ,ఈ ప్రత్యేకతలను తెలియజేసే గోడ పత్రికతో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు స్వాతి మాట్లాడుతూ,ఇంటింటి ప్రచారం వల్ల మెరుగైన ఫలితాలు రానున్నాయని తమ ఆశాభావాన్ని తెలియపరిచారు.ఈ ప్రచారంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇస్లాంలో పర్యావరణ పరిరక్షణ కూడా ఆరాధనే

## షేఖ్ అబ్దుల్ బాసిత్



ఖమ్మం , జూన్ 5 ( వాయిస్ టుడే): సృష్టికర్త అయిన దైవం ఈ సృష్టిని మానవ మనుగడకోసం సమతుల్యం గా సృష్టించాడని, ఆ సమతుల్యతకు భంగం కలగకుండా అవసరమైన మేరకు వాడుకోవాలి ఖురాన్ లో ఆదేశించాడు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం నాడు "మస్జిద్ ఎ ఖుబా" జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా మాట్లాడుతూ.. 1450 సంవత్సరాలకు పూర్వమే పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యత అని, అతి అన్నింటినీ అనర్థమే అని ప్రవక్త ముహమ్మద్ హెచ్చరించారు అని తెలిపారు.

ప్రవహించే నది ఒడ్డున ఉన్న నీళ్ళను వృదా చేయారాదని, పరిశుభ్రత విశ్వాసం లో సగభాగం అని తెలి చుట్టూ పక్కల స్వచ్ఛంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. భూమి పై ఒక మొక్క నాటితే అల్లాహ్ మీ కోసం స్వర్గం లో ఒక మొక్క నాటుతాడు. మీరు పెంచిన చెట్ల వల్ల జీవరాశులు ఎంత కాలం అయితే ప్రయోజనం పొందుతూ ఉంటాయో, అంతవరకు క మీ కర్మల చిట్టాలో మీ కోసం పుణ్యాలు వ్రాయబడుతునే ఉంటాయని ప్రవక్త ముహమ్మద్ తెలిపి పర్యావరణ పరిరక్షణ కోసం చుట్టూ చెట్ల పెంపకానికి పునాధి వేసారు ఆయన. ప్రళయం వస్తుందని అని తెలిసిన మీ చేతుల్లో మొక్క ఉంటే దానిని నాటి వేయాలి అని చెప్పి చెట్ల పెంపకం యొక్క ప్రాముఖ్యత చాటారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వం యొక్క బాధ్యత మాత్రమే కాదని, సమాజం లో ప్రతి ఒక్కరి బాధ్యతని, రాబోయేతరాలకు మనం ఇచ్చే అత్యున్నత బహుమానం స్వచ్ఛమైన గాలి, నీరు పరిశుభ్రమైన వాతావరణం అని అన్నారు.అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని తూట్లు పెట్టరాదని ఇప్పటి కాలుష్యం వల్ల కలిగే అనర్థాలు చూస్తున్నామని అన్నారు. కేవలం ఒకరోజు పరివరణ పరిరక్షణ దినం గా పాటించడం కాదు అని ప్రతి రోజూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ మౌలానా మజ్హార్, సోను బాయ్, మదార్ సాహెబ్, తాజుద్దీన్, రఫీ , షబ్బీర్ , ఉమర్, ఖలీల్ అహ్మద్, షకుర్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు మెరుగుపడాలి

## టీఏసీ సమావేశంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం , జూన్ 5 ( వాయిస్ టుడే ): కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ తన సేవలను మరింత వేగవంతం చేయాలని, ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం అంతరాయం లేని సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ భవన్‌లో ఏర్పాటు చేసిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఆయన సమీక్షించారు.

### సేవల్లో నాణ్యత పెరగాలి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ...మారుతున్న కాలానికి అనుగుణంగా బీఎస్ఎన్ఎల్ సాంకేతికతను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రభుత్వ రంగ సంస్థగా సామాన్యులకు భరోసానిచ్చే సేవలను అందించడం మన బాధ్యత. బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామాలకు విస్తరించడంతో పాటు, వినియోగదారుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని సూచించారు.

### సమస్యల పరిష్కారమే లక్ష్యం

టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుల నుంచి పలు సూచనలను స్వీకరించాక సిగ్నల్ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన కొత్త టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నెట్‌వర్క్ విస్తరణలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

### సంస్థ బలోపేతం అందరి బాధ్యత

బీఎస్ఎన్ఎల్ పునరుజ్జీవనానికి అధికారులు మరింత అంకితభావంతో పనిచేసి కస్టమర్ల నమ్మకాన్ని గెలవాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అత్యంత తక్కువ ధరలో నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, యాసా వెంకటేశ్వర్లు, ఇమామ్ బాయ్, సత్యనారాయణ రెడ్డి, రంజిత్ నాయక్, కనకరాజు, మచ్చా రామారావు, రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

## టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

## ఇంచార్జ్ డిపిఆర్ఓ కు జర్నలిస్టుల బృందం వినతి



ఖమ్మం , జూన్ 5 ( వాయిస్ టుడే) : ఖమ్మం జూన్5: ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఇన్చార్జి డి పి ఆర్ ఓ ఆయుబ్ ఖాన్ ను టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.

తప్పుడు ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి, డెస్క్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన డాక్టర్లు, వాకర్స్

ఖమ్మం , జూన్ 5( వాయిస్ టుడే ): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్లు, పేర్ల ఆదిశంకర్ రావు, శోభాదేవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మొక్కలు నాటారు, అదేవిధంగా పెవిలియన్ గ్రౌండ్ లో చెత్తను తొలగించేందుకు చిన్న ట్రాలీని అందజేశారు. వాటిని సంరక్షించాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులకు పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే చర్యలు అవసరమన్నారు. ప్రతి ఇంటా ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు రామనాథం, ప్రధాన కార్యదర్శి రాకం శ్యామ్ బాబు, సభ్యులువిజయ్, వెంకట్, కృష్ణారావు, దామోదర్ రెడ్డి, ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ప్రధాని కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు, రమ శేఖర్ డాక్టర్ రాంబాబు, చంద్రశేఖర్, నరసింహారావు, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

ఖమ్మం , జూన్ 5 ( వాయిస్ టుడే ) ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ విద్యాసంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డి ఈ ఓ, డిఐఈ ఓ జిల్లా విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్, వెబ్, కేబుల్, డెస్క్, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ ల తో పాటు వివిధ విభాగాలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపర్డెంట్ నాగజ్యోతి లకు వారి కార్యాలయాలలో శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు నిత్యం సమాజ శ్రేయస్సు కోసం



పరితపిస్తూ ఉంటారని, వారి పిల్లలకు ప్రవేట్, ఎయిడేడ్, పాఠశాలలు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా జర్నలిస్టు పిల్లలకు ఈ అవకాశాన్ని కల్పిస్తూ సర్కులర్ జారి చేసే వారిని దీని ఫలితంగా అనేక మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరిందని, 2026- 27 విద్యా సంవత్సరానికి కూడా ఇటు డిఇఓ, అటు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి సర్కులర్లను విడుదల చేసి జర్నలిస్టు పిల్లలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు – ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 6 జూన్ 2026

## అందరి సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: తారా ప్రభుత్వ కళాశాల,సంగారెడ్డిలో ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సహకారంతో కళాశాల ఎన్.ఎస్.ఎస్.; ఎన్సిసి విభాగాలు మరియు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు. ఈ భూమిపై పర్యావరణంలో సమతుల్యత ఉండాలంటే భూభాగంలో 33 శాతం వృక్ష సంపద ఉండాలని, వృక్షాలు ప్రమాదకరమైన విషవాయువులను పిలుచుకొని ఈ భూమిపై జీవించే జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని, మానవులకు సంబంధించిన అన్ని రకాల కలపను అందిస్తాయని, జీవరాశులు, పశుపక్షాదులు, జంతువులకు నివాసయోగ్యంగా పనిచేస్తాయని, కావున ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒక మొక్క నైన నాటి కాపాడితే భూమిపై పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని పేర్కొన్నారు. పట్టణీకరణ,నగరికరణ పేరుతో మానవుడు వృక్ష సంపదను నాశనము చేస్తున్నాడని, ఫలితంగా భూమిపై కాలుష్యము పెరిగి అనేక ప్రమాదకరమైన వ్యాధులకు కారణం అవుతున్నదని తెలిపినారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి లోని జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు రీజినల్ ఆఫీసుకు చెందిన అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ పి.పద్మ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, గాలి, నేల, నీటి కాలుష్యాలను తగ్గి ంచి వృక్ష సంపదను పెంపొందించాలని తెలిపినారు. మనందరి సహకారముతో మాత్రమే పర్యావరణములో సమతుల్యత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షణ సంరక్షించడానికి కృషి చేయాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి మనమందరము కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ అధికారి అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ పి.పద్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ దెబ్బకు యువకుడు మృతి



సైదాపూర్ (వాయిస్ టుడే): మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు ఎండదెబ్బ తగిలి మృతి చెందిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిల్లి శ్రీశైలం (29) గురువారం ఉదయం గొర్రెలను మేపేందుకు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో తీవ్ర ఎండ ప్రభావంతో తల తిరగడం, వాంతులు, విరేచనాలు అవుతున్నాయని తన తండ్రి పిల్లి తిరుపతికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు.దీంతో తిరుపతి గ్రామానికి చెందిన పిల్లి ఎల్లయ్య, ముత్యాల కృష్ణ, పోతరాజు కర్ణాకర్‌లకు సమాచారం అందించి శ్రీశైలాన్ని ఇంటికి తీసుకురావాలని కోరాడు. పోతరాజు కర్ణాకర్‌కు చెందిన ఆటోలో శ్రీశైలాన్ని ఇంటికి తీసుకువచ్చారు. అయితే ఇంటికి వచ్చిన అనంతరం కూడా అతని ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది.వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సుమారు మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో 108 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని శ్రీశైలాన్ని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రోజూ ఎండలో గొర్రెలను మేపేందుకు వెళ్లే క్రమంలో తీవ్ర వడదెబ్బ తగలడంతోనే శ్రీశైలం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. మృతుడి మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




## గంగాదేవి పార్క్‌లో మొక్కల నాటిన ఫారెస్ట్ అధికారులు

రాయికల్ (వాయిస్ టుడే) రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటారు ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో భూమేశ్వర్ మాట్లాడుతు చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, కార్యదర్శి రాజేష్, కనపర్తి శ్రీనివాస్, పకృతి ప్రేమికుడు సుంకిశాల సత్తయ్య గౌడ్ అటవీశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి!

**– సర్పంచ్ అబ్బోజు కవిత బ్రహ్మచారి**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్–05 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్న బొంకూర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం మొక్కల నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బోజు కవిత బ్రహ్మచారి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని గ్రామ ప్రజలకు సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు..

# గన్నవరంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలు అరెస్టు

## రిమాండ్‌కు తరలింపు

కృష్ణా జిల్లా–గన్నవరం(వాయిస్ టుడే): ఈ నెల 30వ తేదీన రా. 8గం ల సమయంలో పామర్తినగర్ పోలిటెక్నిక్ కళాశాల వెనుక సంచలనం రేపిన హత్య కేసులో పురోగతి.. ఇద్దరు యువకుల మధ్య పాత కక్షల నేపథ్యంలో మద్యం సేవించి మాటా మాటా పెరిగిన నేపథ్యంలో ఒకరి హత్యకు దారితీసిన సంఘటన.... వివరాల్లోకి వెళ్లగా మృతుడు కంకిపాడు (మం), వేల్పూరు గ్రామ నివాసి అయిన పామర్తి హేమకుమార్ ఏబిగిల్ వయస్సు 25 మరియు ముద్దాయి వెలివెల జయంత్ కుమార్ ఏజయంత్ వయస్సు 21సం ఇరువురి కుటుంబాల మధ్య గత 2సం రాల నుండి ఉన్న అంతర్గత విభేదాల వలన పగ ఉండగా నేరం జరిగిన రోజు ఇరువురు మద్యం సేవించి గొడవ పడి కొట్టుకుంటున్న సమయంలో వారి ఇరువురికి పరిచయం ఉన్న డొక్కు దిలీప్ అడ్డుకొగా ఆదేసమయంలో ముద్దాయి జయంతి మృతున్ని తన బండి తాళంతో మేడపై పొడవగా చిన్న ఘాయం కాగా దానికి ప్రతీకారంగా మృతుడు తన్న ఇద్దరి స్నేహితులు అయిన లోకేష్ మరియు కదర్ సహాయంతో ముద్దాయి కోసం వెతకగా ఆదేసమయంలో బజాజ్ షో రూమ్ వెనుక ఉన్న కాళీ స్థలంలో క్రికెట్ ఆడుతున్న దిలీప్ వద్దకు వెళ్లి జయంత్ గురించి అడిగ్గా తెలియదని చెప్పడంతో మృతుడితో కలిసి లోకేష్ మరియు ఖాదర్ లు దిలీప్ పై దాడి చేసి వెళ్ళిపోగా, రాత్రి 8గం ల సమయంలో నేర స్థలంలో మృతుడు సిగరేటు త్రాగుతూ ముద్దాయికి కనిపించగా బాగా మద్యం సేవించి ఉన్న ముద్దాయి జయంతి అతని ఇద్దరి స్నేహితులైన గుణదీప్ ఏగుణ మరియు భవదీర్ అనువారితో కలిసి తన ఇంటి నుండి కత్తిని తీసుకు వెళ్లి మృతుడిపై దాడి




చెయ్యగా కుప్పకూలిపోయిన మృతున్ని వారి బంధువులు హాస్పిటల్ కి తీసుకు వెళుతుండగా మృతి చెందగా కేసునమోదు చేసి ప్రధాన ముద్దాయి జయంత్ ను ఆతనికి సహకరించిన అతని స్నేహితులైన గుణ మరియు బావదీర్ లను గురువారం సాయంత్రం అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన కత్తిని మరియు పారిపోవటానికి ఉపయోగించిన మోటర్ సైకిల్ ను గన్నవరం పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ కేసులో పరారీ ఉన్న మిగిలిన ముద్దాయిల పాత్రపై, వారి మధ్య గల సంబంధాలపై విచారణ జరుగుతున్నదుందని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు విచారణ అధికారి అయిన శివ ప్రసాద్ తెలియజేసారు. అరెస్ట్ కాబడిన ముద్దాయిలకు నూజివీడు కోర్టు ఈ నెల 18 వ తారీకు వరకు రిమాండ్ విధించారు దీంతో వీరిని నెల్లూరు జైలు కు తరలించామన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఎఫ్ డి వో సంగీత




నాగార్జునసాగర్, జూన్, 5 (వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలని నాగార్జునసాగర్ అటవీ డివిజన్ అధికారి సంగీత అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అటవీ డివిజన్ నెల్లికల్ అర్బన్ పార్కు పరిధిలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఉత్సవాలలో భాగంగా జూన్ 1 నుండి జూన్ 12వ తేదీ వరకు సాగర్ అటవీ డివిజన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నిమ్మా నాయక్ తండ సర్పంచ్ బాబు నాయక్, సెక్షన్ ఆఫీసర్ రమేష్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి సీపీఆర్, ఏఈడీపై అవగాహన అవసరం

**– డాక్టర్ సీహెచ్ పరశురాం**

రాయికల్(వాయిస్ టుడే): అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్), ఏఈడీ (ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్) కీలక పాత్ర పోషిస్తాయని ప్రతిమ ప్రోగ్రాం మేనేజర్ స్కిల్స్ సిమ్యూలేషన్ సీహెచ్ పరశురాం అన్నారు.ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న హోం ఎయిడ్ హెల్త్, టైలరింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు శుక్రవారం సీపీఆర్,ఏఈడీ వినియోగంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోయిన సమయంలో అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.అలాగే ఏఈడీ పరికరం గుండె స్పందనను విశ్లేషించి అవసరమైతే విద్యుత్ షాక్ అందించడం ద్వారా సాధారణ గుండె స్పందనను పునరుద్ధరించడంలో సహాయపడుతుందని వివరించారు. ఏఈడీ పరికరాలు సాధారణ ప్రజలు కూడా వినియోగించగలిగేలా రూపొందించబడ్డాయని,అత్యవసర సమయాల్లో ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

సీపీఆర్‌తో పాటు ఏఈడీని సమయానికి వినియోగిస్తే బాధితుడి ప్రాణాలు నిలబెట్టే అవకాశాలు రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువగా పెరుగుతాయని చెప్పారు. పాఠశాలలు,కళాశాలలు, కార్యాలయాలు,ప్రజా ప్రదేశాల్లో ఏఈడీ పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్, ఏఈడీ వినియోగంపై శిక్షణ పొందాలని, ప్రాణాలను కాపాడే ఈ నైపుణ్యాలను నేర్చుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, ఆర్గనైజర్ రఘుపతి,శ్యామల, సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.



## మురుగు నీటితో అస్తవ్యస్తంగా బండారగూడెం పరిష్కరించాలని గ్రామస్తుల డిమాండ్

కృష్ణా జిల్లా–గన్నవరం(వాయిస్ టుడే): బాపులపాడు మండలం, బండారగూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. సరైన డ్రైనేజీ కాలువలు లేకపోవడం, ఉన్నవి కూడా పూడికతీతకు నోచుకోకపోవడంతో మురుగునీరంతా ప్రధాన రహదారులపైకి వచ్చి చేరుతోంది. గ్రామ ప్రధాన కూడళ్లలో మురుగునీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే గ్రామంలోని పరిస్థితి ఇలా ఉంటే, వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లన్నీ మురుగునీటి మయంగా మారడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు నడక సాగించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. నిలిచిన మురుగునీటి వల్ల దోమలు పెరిగి, అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దుర్వాసనతో స్థానిక నివాసితులు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత కొంతకాలంగా గ్రామస్తులు, ప్రజా సంఘాలు అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా, ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంచాయతీ పాలన పూర్తిగా నిర్లక్ష్యంగా సాగుతోందని, కనీస మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలమయ్యారని వారు ఆరోపిస్తున్నారు.

ఈ సమస్యపై జరిగిన గ్రామస్తుల ఆందోళనలో సిపిఎం పార్టీ నాయకులు బర్రె లెనిన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు కనీస అవసరాల కోసం అల్లాడుతుంటే అధికారులు కళ్లు మూసుకుని కూర్చోవడం దుర్మార్గమని, మురుగునీటి సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే అధికారులు స్పందించి, బండారగూడెంలో డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, శాశ్వత ప్రాతిపదికన కొత్త కాలువలను నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రి చిరాగ్ పాస్వాన్‌కు ఘన స్వాగతం



కృష్ణా జిల్లా–గన్నవరం(వాయిస్ టుడే): కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ విశాఖపట్నం నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఘన స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం తదితరులు చిరాగ్ పాశ్వాన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. కేంద్ర మంత్రికి వారు ప్రజాప్రతినిధులు, అధికారుల తరఫున ఆత్మీయంగా స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా మాట్లాడారు.

## జహీరాబాద్‌లో క్రైస్తవ మైనారిటీ కోఆర్డినేటర్‌గా అస్మా నియామకం



ఝరాసంగం జూన్05 (వాయిస్ టుడే): జహీరాబాద్: తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ దీపక్ జాన్ , జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి శ్రీమతి అస్మాను క్రైస్తవ మైనారిటీ కోఆర్డినేటర్‌గా నియమించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో సాన్నిహిత్యం కలిగి, చురుకైన కాంగ్రెస్ కార్యకర్తగా గుర్తింపు పొందిన అస్మా.సేవా భావం, నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని ఈ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. కోఆర్డినేటర్‌గా ఆమె క్రైస్తవ మైనారిటీ సంక్షేమ కార్యక్రమాల సమన్వయం, చర్చి నిర్మాణాల పురోగతి పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, రుణాల కోసం దరఖాస్తు చేసే వారికి మార్గనిర్దేశం చేయడం వంటి బాధ్యతలు నిర్వహించనున్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా అస్మా. మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ వ్యవహారాల మంత్రి, కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ దీపక్ జాన్, అలాగే స్థానిక నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 05: నిర్మల్ జిల్లా తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేవని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని నిర్వహించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిజెపికి అసలైన బలం నీ బద్ధత కలిగిన కార్యకర్తలేనని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంత కర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏ కథ మానవ తవాదా సిద్ధాంతాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలని సూచించారు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**